# పక్షుల

వి. వి. బి. రామారావు

"క్లిక్కొచ్చే కథ చెబుతా, వినండి."

"వింటున్నాం."

"మహాభరాటా అది పంచకంలో జన్మ వృత్తాంతాలెన్ని ఉన్నయ్యో, నీకు తెలుసా?"

కథనానికి ఉపక్రమించబోతూ అడిగాడు మాధవ్‌రావు.

విరించి పుటుక్కున ప్రశ్న వేశాడు. "మహాభారతంలో జన్మ వృత్తాంతం లేని దెవరికి? పంచ పాండవులకీ, శ్రీకృష్ణుడికీ, కర్ణుడికీ, ద్రౌపదికీ, విరటుడికీ, శకునికీ అసలు లేని దెవరికి? ఉట్టి చవట ప్రశ్న వేశావ్. క్లిక్కొచ్చే కథ చెప్పే పద్ధతి ఇది కాదు. మన ఎపిక్స్‌ను మనం కించపరచుకోవడం ఎట్ లీస్ట్ మనలాంటి వాళ్ళం చెయ్యవలసిన పనికాదు."

"అంటే నే వేసిన ఉచ్చులో పడ్డావ్" విలాసంగా గ్లాసులోని విస్కీలోంచి ట్యూబ్‌లైటు వంక చూస్తూ అన్నాడు మాధవ్‌రావు. "సన్యాసీ! మనం అంటే ఈ జనరేషన్ వాళ్ళం. కాకపోతే నేటి యువతరం. దాన్ని మహాభరాటా అన్నంత మాత్రాన దాని విలువ పోలేదోయ్ విష వృక్షం లొచ్చాక రామాయణం విలువ పెరిగిందనే నా నమ్మకం. దాంతో డివైన్ కామెడీ మన మహాభరాటా రెండూ నాకు తెలిసిన మేరకు బేరీజు వేస్తే మనది ఆ ఇటాలియన్ కవి రాసినదాని కంటే ప్రాచీనమే కాదు పరమాద్భుతం కూడా. అసలు అంతకథ కథే అనుకుంటే అంతగా ఊహించ గలగడం, పేర్లు తికమక పడిపోకుండా కొల్లలు కొల్లలుగా ఉపాఖ్యానాలు ఏక బిగిగా తివాసీలో క్లిష్టమైన డిజైన్‌లా నెయ్యగలగడం. . ."

"గురూ! క్లిక్కొచ్చేసింది కాని ఇక నువ్ ఆపు. నే ప్రయత్నిస్తా."

"రైట్. నరసింగరావ్ జాన్‌కి సిగ్నల్ ఇచ్చేశాడు."

"గో ఎహెడ్. నా కథతరవాతవిందురు గాని." మాధవ్‌రావు వెనక్కి తగ్గాడు.

"ఆ పెద్దమనిషిని చూసిన పది నిమిషాల్లో అతని భార్యను చూడాలనిపించింది."

"ఎవరా పెద్దమనిషి, ఏమా లేమి కథ?" కుర్చీలో వెనక్కి చేరబడ్డ మాధవ రావ్ అడిగాడు. అందరూ ఫక్కుమని నవ్వారు.

"మధ్యలో ప్రశ్న వేస్తే నేను కథ చెప్పను. . . టాక్సీ ఉంది సార్ అన్నాడో అబ్బాయి నేను బస్‌స్టాండ్ దగ్గరకు వచ్చేసరికి. ఎలాగూ ఒక గంట వరకూ నాన్‌స్టాప్ లేదు కదా అని సరే కున్నాను. తీరా డ్రైవరు ఎన్. ఆర్. ఎమ్. టీ. దగ్గరకుతీసుకువెళ్ళి ఆపేశాడు ఇంకో రెండు టిక్కెట్లొస్తా యని. ఒక లావుపాటాయన సినిమా హీరో డ్రెస్‌లో జానెడు సిగరెట్ కాలుస్తూ 'జస్ట్ ఎ మినిట్' అన్నాడు నన్ను దిగమని సైగచేస్తూ. నేను ఫ్రంట్ సీట్ విండో దగ్గరది వాడి కివ్వదలుచుకో లేదు. నేనే డబుల్ పన్నా అంటే నా కంటే డబుల్ ఉన్నాడు ఆ పెద్దమనిషి. నేను దిగి అతన్ని లోనికి రానిచ్చి విండో సీటు ఆక్రమించుకున్నాను. టాక్సీ బయలు దేరింది. ఒక రెండు నిమిషాల్లో మళ్ళీ ఆగిపోయింది.

"పేపర్స్ ఆవ్‌నే పాస్‌హై?" హీరో మార్కు మనిషి వెనక సీట్లో కూచున్నా యన్ను అడిగాడు.

"రివర్స్ కరో యార్." అతనితో వచ్చి నతను.

"నో, నో. స్టాప్ ఇట్. ఐ విల్ గో ఎండ్ గెట్ దెమ్."

వాళ్ళిద్దరూ టాక్సీ కట్టించుకుని నా లాంటి మరో నలుగుర్ని పాసింజర్లుగా తీసుకున్నట్టనిపించింది.

"రే భాయ్! హమారా ఘర్ కే పాస్ చలో" అన్నాడు.

నాకు ఒళ్ళు మండింది. ఏదో వ్యాపారస్తుడిలాగ ఉన్నాడు. తెలుగువాడే. టిక్కెట్టు కలెక్టర్‌లా అన్ని భాషలూ మాటాడేస్తున్నాడు. తెలుగు ఉచ్చారణ రాజమండ్రి మార్కులా ఉంది. సంభాషణంతా యిబ్బై వేలూ లక్షలూ మధ్య నడుస్తుంది.

"నలుగురిలో ఎవరు దురదృష్టవంతులుంటాడో తెలియదు. ఎందుకైనా మంచిది నేను ఎక్కడికి వెడుతున్నానో ఇంట్లో చెప్పలేదు. ఒక్క మాట చెప్పి వస్తా" అంటూ కారు దిగాడు.

నేనూ ఎందుకు దిగాను. ఆ తరవాత అతను దిగాడు.

ఇల్లు పెద్దదే. కింద భాగంలో ఒక కంపెనీ ఆఫీసు ఉంది. పక్క నుండి మేడ మీదికి మెట్లు. అక్కడ ఉన్న చిన్న అమ్మాయితో ఏదో చెప్పి జేబులోంచి ఏదో తీసి ఇచ్చి 'చలో యార్' అన్నాడు తిరిగి వచ్చి.

ఆ పాప అధునాతనంగా ఉంది. బాబ్డ్ హెయిర్. స్లీవ్‌లెస్ బ్లవుజూ. ఎనిమిదో క్లాసు వయస్సు.

కొంత సేపు నా పక్క మనిషి వెనక సీటులో అతను మాటలు విన్నాక విషయం కొంత తెలిసింది. ఆ హీరో మార్కు మనిషి లారీ సప్లై ఆఫీసు రన్ చేస్తున్నట్టున్నాడు. రాజమండ్రి లారీ విశాఖకిపొద్దున ఎనిమిదింటికిబయలు దేరింది. చేరినట్టు ఫోన్‌రాలేదని గొడవ పడిపోతున్నాడు. 'విజయనగరం నుంచీ ఒక ట్రంక్‌కాల్ కొట్టేద్దాం' అన్నాడు నా పక్కనున్న మనిషి.

మంచి మందు రాయుడిలా ఉన్నాడు. పిప్పళ్ళ బస్తాలా ఉన్నాడు. మనిషి సైజూ పుబ్బిన ముఖమూ, మాట జోరూ అన్నీ అదే విషయాన్ని వివరిస్తున్నాయి. డబ్బూ, లక్షలూ, వేలూ ఫలానావాడి కీ పూ, మరొకడి కైపూ— హిందీ, ఇంగ్లీషు, తెలుగూ, అహంకారం, మూర్ఖత్వం, తాగుబోతుదనం కొట్టవచ్చినట్టు కనపడుతున్నాయి. మనిషి మాటలను బట్టి అతను హైస్కూలు దాటినట్టు కనపడలేదు.

చదువుకు విలువ పోయింది. డబ్బుకే విలువ.

ఇతగాడి భార్య ఎలా ఉంటుంది? ఆ పాపను చూశాక నాకు ఆవిడను చూడాలనిపించింది."

"చూశావా?"

"అతనికి భార్య ఉందా?"

"నువ్ చూసింది అతని భార్య నని గారంటీ ఏమిటి?"

మూడు ప్రశ్నలు ఒకదాని వెంట మరొకటి వచ్చాయి.

"చూశాను. ఉంది. గారంటీ లేదు. ఇక వివరాలు". గొంతు సవరించుకున్నాడు జాన్.

అతని ఇంటి దగ్గరకు వెళ్ళి ఆ కంపెనీ ఆఫీసులో జొరబడి అందులో ఒకతన్ని అడిగాను మేడ మీద భాగంలో ఎవరున్నారని, ఆఫ్‌కోర్స్ దీనంతటికీ ఒక వారం పట్టిందనుకోండి. అతను నే నన్నుకున్నట్టు లారీ సప్లై కంపెనీ యజమాని కాదు. స్వస్థలం రాజమండ్రి అట. పేరు కిరన్. ధైర్యంగా బెల్ కొట్టాను. ఒకామె వచ్చి తలుపు తీసింది. మనందరికంటె ఎత్తుగా ఉంది. లోపలికి రమ్మని సోఫా చూపించింది. కూచున్నాను.

'రాజమండ్రి నుంచా?'

'కాదండి, కిరన్‌గారు. . .'

'కిరన్?'

'ఈ ఇంటి ఆయన, లారీ. . .'

'ఒహో అతనా. . . మా వాడే లెండి . . . జరీనా! మీ వాటి కోసం ఎవరో వచ్చారు.' దిగ్గున లేచి వెళ్ళిపోయిందామె.

తెల్లబోయాను నేను.

'అంకుల్! అమ్మ ఇంట్లో లేదు. మోహిని ఆంటీని రమ్మని చెప్పనా?'

'అక్కర లేదమ్మా, ఇంతకీ ఇప్పుడు నాతో మాటాడి నానిడ ఎవరు?'

'ఆవిడా—హేలం జ్యోతి. . . పేరు బాగుంది కదూ. అమ్మ లోడ్ తీసుకుని బెజవాడ వెళ్ళింది. మోహిని ఆంటీని పిలుస్తా'. చూస్తూ ఉండగానే ఫోన్ తీసి డయల్ చేసి 'హలో! గివ్‌మీ రూమ్ నంబర్ తర్టీపన్. . . థాంక్యూ.'

'అంకుల్! అమ్మ ఎంగేజిమెంట్‌లో ఉంది. గివ్ మీ యువర్ నంబర్— ఆంటీ విల్ గివ్‌యూ ఎ రింగ్.'

అప్పటి కాని నాకు బోధ పడలేదు.

ఈ లోగా హేలంజ్యోతి ఒక ట్రేమీద విస్కీ సీసా, ఒక గ్లాసూ, రెండు సోడాలూ పట్టుకొచ్చింది.

'సారీ, నేను మళ్ళీ వస్తా.' లేచి నుంచున్నాను.

బేబీ ఎలా మాయమై పోయిందో నేను చూడనే లేను.

"కిరన్ మీకు సరియైన మర్యాదలు

లభించ లేదంటే నా దుమ్ము దులిపే స్తాడు.'

'నే నొచ్చినట్టు అతనికి చెప్పకండి. 'అయితే. . . మేడ మీద చిన్న గది ఖాళీగా ఉంది.'

'మళ్ళీ వస్తా.'

బయటపడేసరికి నాకు చెమట పట్టేసింది.

నసాసరి మేడ దిగి కింద భాగంలో ఉన్న కంపెనీలోకి పరుగు లాంటి నడక లంకించుకున్నాను.

మేడమీద నుంచి పకపకలు.

నేను అడిగా కంపెనీ ఆఫీసులో మనిషిని కిరన్ ఎవరని. 'తెలీదా?' అని అడిగాడు. మిమ్మల్ని చూడగానే అను కున్నాను. స్వామిగారు కావాలని అడగండి విషయం మీకు బోధ పడుతుంది.' ఇన్ వాయిస్ ఫైళ్ళు లాంటివి ఒకదాని తరవాత ఇంకొకటి తీసి ఎందుకో తెగ వెదికేస్తున్నాడు. నాకు మళ్ళీ ఆ ఇంటికి వెళ్ళే ధైర్యం లేకపోయింది.

కథనం ముగించాడు జాన్.

"హోలి వెత్రివెంగళప్పా! నువ్ వెళ్ళింది రంగమ్మ కంటాక్ట్స్ ఎస్టాబ్లిష్మెంట్ కి.

నీ కథలో కిక్కూ లేదు. తొక్కా లేదు. మనిషి కొకపేరు చెబుతూ, ఉంటాడు నీకు కనపడ్డ పిప్పళ్ళబస్తా. జరీనా, హేలం జ్యోతి, మోహిని ఇత్యాది పేర్లు ఆ ఇంట్లో ఉండే బళ్ళు. నీకు ఈ లోకం సంగతి, అందులోనూ ఈ తరహా ప్రజల సంగతి తెలియదు. ఖంగు తిన్నావ్. . . అంతకంటె చిత్ర మైనది చెబుతా." మహమ్మద్ ప్రారం భించబోయాడు.

బేరర్ మళ్ళీ డ్రింక్స్ తెచ్చాడు. రేబాయ్! ఈట్స్. . . పొటేటో చిప్స్ నాలుగు పేకెట్లు, పావు కేజీ జీడి పప్పు . . . సారీ అర కేజీ. . . తరవాత మళ్ళీ కనిపించు."

టెలిఫోన్ మోగింది.


"ఎస్. నరసింగరావ్ హియర్. . . ఓ మినా! దట్స్ గ్రేట్ బట్ నాట్ టు నైట్. . . నో, నో. సర్టెన్లీ ప్లీజు విరించి ఈజు ఎ ... పోలాంగ్ దేన."


అబ్బ ఈ ఆడవాళ్ళతో ... వచ్చింది ఇప్పుడు మాంచి ... నంలో ఉండగా బొత్తిగా ... . . .ప్స్. . .గురూ! గ్లాస... విరించీ! జస్ట్ ఫర్ కంపె... ఎ స్మాల్ వన్."

"నా సంగతి తెలిసి ... అల్లరి పెడతావ్. యూ ... నా కోటా మహమ్మద్ గాడి ...

"సరేలే వాడెలాగూ ము... పట్టిస్తూనే ఉన్నాడు."

"జాన్! ఎప్పుడు నా ... పోతాడు. అసలు నీ జీవితంలో ... ఒక సన్నివేశంచెప్పు". మహమ్మ... బుచ్చుకున్నా తెప్పరిల్లుకున్నా...






"రైట్ అది చెపితే ఇక నిన్ను ఏ రోజూ తాగమనను."

"నువ్ తాగమన్నా నేను తాగను. కారణం, నీ డబ్బు వృధా చెయ్యడం నా కిష్టం లేదు. అంటే నా డబ్బుతో తాగమంటావ్. ఎట్‌లీస్ట్ మన వాళ్ళకి ఉండకూడని అలవాటు ఈ తాగుడు. రాజకీయాలు నాకు తెలియవ్ కాని ఇది తయారు చెయ్యడం, సేవించడం మానేస్తే మానవజాతి మనుగడ మాట దేవుడెరుగు—మన దేశంలో దరిద్రం వదిలి పోతుంది."

"వీడిని పిలవడం" జాన్ ప్రారంభించ బోయాడు.

"నోర్మూయ్. మనలో అందరి మీదా అందరికీ సరిసమానమైన హక్కుంది. వాడు తాగడు. నువ్ నరసమ్మ మొహం చూడవ్. చీట్లపేక జోలికి పోడు మహమ్మద్. అన్నింటికీ దూరంగా ఉంటూ కథ అల్లేస్తూంటాడు మాధవరావ్. ఈచ్ టు హిస్ టేస్ట్. సారీ బ్రదర్ విరించి ఏవో చెప్పబోతున్నాడు."

"మధు భార్య మధుని వదిలేసి వెళ్ళి పోయిందట. ఎందుకో మీ కెవరికైనా తెలుసా?" విరించి అడిగాడు.

"మధును బాగా తెలుసుకాని, భార్య అతన్ని వదిలేసిందంటే ఆశ్చర్యంగా ఉంది. నాలుగు అంకెల జీతం, వాల్తేర్ క్లబ్‌లో మెంబర్‌షిప్. దాసదాసీజనం. తివాసీలు వదిలేసిందంటే వింతే." నరసింగరావ్ తెల్లబోయి తనఆశ్చర్యాన్ని మాటల్లోనూ వ్యక్తం చేశాడు.

"మధూ భార్య పేరు" మాధవ్‌రావ్ అడిగాడు.

"శశిధర్—శశీ అని అందరూపిలవడం పరిపాటి. శశి ఇలా చేసిందంటే నేనూ ఊహించలేకపోయాను. ఒక మనిషిని మరో మనిషి అర్థం చేసుకోవడం అసంభవం అంది శశి స్నేహితురాలు అపర్ణ. అపర్ణ అదే మన బష్షి గాడి వైఫ్. ఫుట్‌బాల్ ఆడేవాడు జ్ఞాపకం ఉందా? అపర్ణ, శశీ ప్రాణసఖులు. శశికీ, మధుకూ మధ్య రహస్యాలున్నయ్యేమో. కాని శశికీ, అపర్ణకీ ఏ విధమైన అరమరికలూ, రహస్యాలూ లేవు. సరే శశి వెళ్ళిపోయింది. మధు పిచ్చివాడయి పోలేదు. క్లబ్బుకు వెళ్ళడం మానేశాడట. అపర్ణ అతని ఇంటికి వెళ్ళి పరామర్శించి వచ్చిందట. కారణం ఏమీ తెలియదని చెప్పాడట మధు. అపర్ణకీ తెలియదంది."

"తరవాత?"

"తరవాత అపర్ణే ఒకరకమైన క్యూరియాసిటీతో స్నేహితురాళ్ళ ద్వారా శశి బెంగుళూరులో ఉంటున్నసమాచారం సేకరించింది. స్త్రీకి కావలిసిందిది సెక్యూరిటీ అన్నది అన్ని జనరలైజేషన్స్ లాగే స్టుపిడ్ ఓవర్ సింప్లిఫికేషన్. శశికి సెక్యూరిటీకి పెళ్ళికి ముందు లోటు లేదు. మధు రెండో పెళ్ళి వాడని శశికి మొదటినుంచీ మనసులో దిగులు. చిన్న నాటి స్నేహితుడు బెంగుళూరులో ఉన్నట్టు ఎవరికీ చెప్పలేదు. హెచ్. ఎమ్. టీ. లో సాధారణమైన ఉద్యోగం చేస్తున్నాడట. లోతు తెలియని మనసులు ఆడవాళ్ళకే ఉంటాయ్."

"బహుశః పిల్లలు లేరన్న దిగులుతో . . ."

"పెళ్ళయి ఆరు నెలల్లోనే పిల్లల కోసం 'దిగులు' వస్తుందా?"

"సారీ." జాన్ పొరపాటుని ఒప్పుకున్నాడు.

"మరి ఆవిడ అతన్ని ఎందుకు వదిలేసిందట?"

"అదే విచిత్రం మనిషికి లేనిది కావాలి. ఉన్నదంటే విసుగు. ఆవిడకి మధుతో పెళ్ళి పెద్దలు చూసి చేసినది. కావాలనుకున్నది ఆత్మీయత ఐడెంటిఫికేషన్ భాస్కర్ వచ్చి తీసుకువెళ్ళి పోయాడు శశిని". విరించి ముగించాడు.

"అసలు ఆడదాన్ని మనసునా తెలుసుకో గలిగిన దేవుడా? అన్నీ ఉన్నా ఏది ఎలా ఆనందించాలో తెలియని వాళ్ళ సంగతి ఏం చెబుతావ్. పురుష సంపర్కం ఏవగించుకునే గ్లోరియానా గురించి విన్నావా?" జాన్ అడిగాడు.

"ఆవిడెవరు?"

"ఒక మందుల కంపెనీ యజమాని కూతురు. చిన్నతనంలోనే తండ్రి పోయాడు. తల్లిని ఇంకొకరు మోసం చేశారు. ఆవిడా చనిపోయింది. ఏహ్యమైన వివరాలు మనకనవసరం. కాని గ్లోరీ దాదితోపాటు ఉంటూంది. దాది గ్లోరీని పెంచింది. పెళ్ళి చేసుకోమని ప్రాధేయ పడింది. శత విధాల ప్రయత్నించింది గ్లోరీ మనసును తిప్పడానికి. కాని లాభం లేకపోయింది. గ్లోరీకి ఆనందం డబ్బు సంపాదించడం. కంపెనీ వ్యవహారాల్లో మగాళ్ళకి భాగం ఇవ్వక తప్పలేదు. అయినా వారి పట్ల అసహ్యధోరణి దాచుకోలేకపోవడం ఆవిడలోని బలహీనత. ఒకసారి మీటింగ్‌కు ముందు ఒక డైరెక్టర్‌తో భేటీ వచ్చింది. డైరెక్టర్ ఆమెను బ్లాక్ మెయిల్ చెయ్యడానికి ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని వెయ్యి కళ్ళతో నిఘా వేయించాడు. లాభం లేకపోయింది. గ్లోరీ ముక్కుకు సూటిగా పోయే మనిషి. ఇంద్రుడి లక్ష్యం చంద్రుడి లక్ష్యం లేని మనిషి. తన డ్రైవరు ద్వారా గ్లోరీ ఇంట్లో పని మనిషికి గేలం వేయించాడు ప్రతికక్షి.

రోజులు గడుస్తున్నాయి. ఇంక మీటింగ్ ఐదు రోజులుందనగా డ్రైవరు ఒక రాత్రి పదకొండు గంటలకు ఫోన్ చేశాడు ఒక మందుల షాపునుంచి. మీతో అర్జంటుగా మాట్లాడాలి. ఇంటికి వస్తున్నానని.

పది నిమిషాల్లో డైరెక్టరూ అతని డ్రైవరూ కలిశారు.

కొంచెం వణుకుతూ డ్రైవర్ ప్రారంభించాడు.

"సార్! కోమల రోజూ ఆవిడకి పదింటికి పాలు తీసుకు వెళ్ళి ఇవ్వడం అలవాటు. గదిలో ఆవిడ లేకపోవడంతో గబగబా నాలుగు గదులు వెదికింది. కనపడలేదు. కంగారుగా ఇల్లంతా వెదికింది. కింద చూసింది. లాన్‌లో లేదు. అవుట్‌హవుస్‌లో లైటు వెలుగుతున్నటు వెంటిలేటరులోంచి కనపడింది. కిందకు దిగి వెళ్ళింది. అవుట్‌హవుస్ గదికి కర్టెన్ మాత్రం ఉంది.

మెల్లిగా తొలిగించి చూసింది.

సోఫా మీద వెల్లకిలా పడుకుంది గ్లోరీ. ఒంటిమీద బట్టలేదు. ఎవరో గిలిగింతలు పెడుతున్నట్టు కదులుతూంది. గదిలో ఇంకెవరూ లేరు. ఎదురుగా టేబిల్ మీద సీసా. . . పనిమనిషి దూరంగా వచ్చి 'అమ్మగారూ' అని పిలిచింది. మరో ఐదు నిమిషాలకు గదిలో లైటు ఆర్పి బయట పడింది గ్లోరీ. వెంటనే పనిమనిషికి ఉద్వాసన జరిగి పోయింది."

"ఇంతకీ ఆవిడ. . ." మాధవరావ్ అడిగాడు.

"నా నోటితో చెప్పాలా?. . . గ్లోరీ తల్లిని మోసం చేసిన డ్రైవర్

(మిగతా 42వ పేజీలో)

> చిన్న శత్రువు, పెద్ద శత్రువు అని లేదు—శత్రువు శత్రువే.
> —ఫ్రాంక్లిన్
>
> * * *
>
> మన బాహ్య ప్రవృత్తులను ప్రతి రూపాలు మన శత్రువుల.
> —షేక్స్‌పియర్

నటరత్నాలు

# బంకుపల్లి సన్యాసిరావు

సన్యాసిరావుగారు శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట తాలూకా, గుగ్గిలి గ్రామంలో 1923 లో జన్మించారు. ఆరామ ద్రావిడ శాఖకు చెందిన ఆంధ్ర బ్రాహ్మణులు, చిన్న తనంలోనే తండ్రి చనిపోవడం వల్ల మేనమామ గారి వద్ద కింతలి గ్రామంలో ఇంగ్లీషు విద్యను అభ్యసించారు. తరువాత భీమునిపట్నం శ్రీ అంపోలు లక్ష్మీనారాయణ శాస్త్రి గారి వద్ద యజుర్వేద విద్యాభ్యాసాన్నీ, అరసవిల్లి బొంపాడ రామారావు గారి వద్ద సంగీత విద్యనూ, రావి వెంకట శాస్త్రి గారి వద్ద సంస్కృతాంధ్రాలనూ అభ్యసించారు.

చిన్నతనంలోనే 'రామదాసు' నాటకంలో రఘురాముడుగాను, 'హరిశ్చంద్ర'లో లోహితాశ్యుడుగాను బాల పాత్రలు ధరించి, తన గానంతో ప్రేక్షకులను తన్మయులను చేసేవారు.

తరువాత ఆయన చింతామణి, సత్యభామ, సావిత్రి, చంద్రమతి మొదలైన స్త్రీపాత్రలను సమర్థవంతంగా పోషించి, అందమైన రూపంతో, అమర గానంతో, పాత్రోచిత నటనతో ప్రేక్షకులను ఉర్రూతలూగించేవారు.

ఆ తరువాత ప్రసిద్ధ సురభి నాటక కళాకారుడైన సురభి వనారస చిన రామయ్య గారి నాటక సమాజంలో ప్రవేశించి సుప్రసిద్ధ కళాకారిణి సురభి కమలాబాయితో ఆ సమాజంలో ప్రముఖ పాత్రలను ధరించారు.

సన్యాసిరావుగారి పాత్రలలో ఎన్నదగినదీ, మెచ్చదగినదీ చింతామణి పాత్ర. ఆ పాత్రను ఎంతగానో రాణింప చేశారు. ప్రతి సమాజం వారూ సన్యాసిరావు గారినే చింతామణి పాత్రకు ఆహ్వానించేవారు. ఆయన చింతామణి పాత్రకు కనక వర్షం కురిసేది. ఆ ప్రాంతంలో ప్రజాభిమానాన్ని అపారంగా చూరగొన్న ప్రఖ్యాత నటులు సన్యాసిరావు గారు. ఆ రెండు జిల్లాలలో ఆయన ప్రదర్శించని కేంద్రమంటూ లేదు. ఆ విధంగా ఎన్నో నాటక సమాజాలనూ, నటీనటులనూ ఉత్తేజపరిచి నాటక రంగ పురోగమనానికి ఎంతగానో తోడ్పడ్డారు.

ప్రసిద్ధ నటులైన శ్రీ కె. రఘు రామయ్య, కొచ్చర్లకోట సత్యనారాయణ దొమ్మేటి, ఎస్. పి. లక్ష్మణ స్వామి, దాసరి కోటి రత్నం, కన్నాంబ మొదలైన నటీ నటుల సరసను ఎన్నో నాటకాలలో విభిన్న పాత్రలను ధరించారు.



సన్యాసిరావు గారు కేవలం నటులు గానే కాక, సుప్రసిద్ధరంగస్థల నటులూ, హరికథకులూ అయిన కీ. శే. బొప్పల్లి సూర్యనారాయణగారివద్ద హరికథలను అభ్యసించి, ఆంధ్రదేశంలోనే కాక, రాష్ట్రేతర ప్రాంతాలైన భద్రక్, కటక్, కలకత్తా, ఖరగ్ పూర్ మొదలైన పట్టణాలలో హరికథలు చెప్పి, వారి ఆదరాభిమానాలను అపారంగా చూరగొని, అనేక రజత పాత్రలనూ, రజత పతకాలనూ బహుమతులుగా అందుకున్నారు.

సన్యాసిరావుగారు మంచి గేయ రచయిత; వ్యాసకర్త. అనేక పత్రికలలో వీరి వ్యాసాలు, గేయాలు ప్రచురించబడినవి.

శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లాలలో, ఎన్నో నాటక సమాజాలను స్థాపించి, వారి ప్రదర్శనాలకు ప్రయోక్తగా ఉండి, ఎంతో మంది నటీనటులకు శిక్షణ ఇచ్చి, ఉత్తమ నటులకూ, సమాజాలకూ మార్గదర్శకు లయ్యారు. ఈనాడు ఎంతో మంది నటీనటులు, హరికథకులు వీరికి శిష్యులుగా ఉన్నారు.

ఇటీవల వీరి సేవలకు మెచ్చి నరసన్నపేట కాలేజీ ప్రిన్సిపాల్ గారి ఆధ్వర్యంలో పౌరులు పండిత సత్కారం చేశారు.

ఈనాటికీ సన్యాసిరావుగారు ఆ ప్రాంతంలో ఎక్కడ నాటక ప్రదర్శనం జరిగినా, నాటక సమాజ మేర్పడినా వాటిలో పాల్గొని, వారిని ఉత్సాహపరుస్తూ కళాసేవ చేస్తున్నారు.

కేవలం కళాతృష్ణతో, కళాదృష్టితోనే నాటకాలను ప్రదర్శించారు సన్యాసిరావు గారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళంజిల్లా తిలారు గ్రామంలో నివసిస్తున్నారు.

మిక్కిలినేని
రాధాకృష్ణమూర్తి

---

[illegible]

ఒకప్పుడు ఆ అవుట్ హవుస్‌లోనే ఉండేవాడట. . .

''వండర్‌ఫుల్. మిస్టర్ జాన్, నీకెలా తెలిసింది?'

''డైరెక్టర్ డ్రైవర్ ఫ్రెండ్ ద్వారా. డ్రైవర్‌నీ. అతని ద్వారా, డైరెక్టర్‌నీ. . .'

''ఈ కథతో నీకు కిక్కొచ్చినట్టుంది. కాని మనిషి అవున్నత్యానికి తార్కాణంగా ఒక కథ చెబుతా వింటారా?'' విరించి ఒక గ్లాసుడు నీళ్ళు తాగాడు.

''నాకు టైమైంది. వెళ్లొస్తాను.'' జాన్ లేచాడు.

''ఆ వేళయేసరికి అది లేకపోతే గురుడు విలవిల్లాడి పోతాడు''. మహమ్మద్ జోక్ చేశాడు.

అందరూ నవ్వారు. డ్రింక్స్ అయిపోయాయి.

ఒకరి తరవాత ఒకరు లేచి సెలవు తీసుకున్నారు. చివరకు మిగిలింది నరసింగ రావ్, విరించి.

''విరించీ! మనందర్నీ కలిపింది కాలేజీ, కాలేజీ తరవాత విడిపోయాం. ఇన్ని రకాల వాళ్ళను, ఇన్ని రకాల బాక్ గ్రౌండ్స్‌లో పెరిగిన వాళ్ళను కలిపింది కాలేజీ. చాలా రోజులకు కలిశాం. పార్టీ బాగా జరిగింది. రేపు నేను హైదరాబాద్ వెళ్ళిపోతాను. మళ్ళీ ఎన్నాళ్ళకు కలుస్తామో. ఎలా ఉంది నీ జీవితం?''

''జానకి ఇప్పుడు ఇక్కడే ఉంది తెలుసా?''

''జానకి. నీ ఫ్రెండు. . .''

''ఆ, జానకే నన్ను మురిపించి వెళ్ళిపోయింది. నా బతుకు నేను పాడ చేసుకున్నా నన్నారు అందరూ. నువ్వు అలాగే అన్నావ్. మన స్వభావాన్ని మనం మార్చుకో గలమనే మనం అనుకుంటాం అవివేకంతో. పుర్రెతో పుట్టిన బుద్ధి పుడకలతోనే పోవాలని సామెత. నిజం . . .''

''జానకి ఎక్కడుంది?''

''టీ. బీ. హాస్పిటల్లో. . . బహుశః ఒకనెల కంటె బతకదని సూపరెంటు చెప్పాడు. . . ఎవడో ముక్కు మొహం తెలియనివాడైతే అనుకోవచ్చు: . . సొంత బావ రెండేళ్ళ తరవాత వదిలి వెళ్ళిపోయాడట. విజయవాడ వీధుల్లో నలిగిపోయింది జానకి. మంగళగిరి శానిటోరియం నుంచి చివరి కోరికగా విశాఖ వచ్చింది. నన్ను పిలిపించింది. నా దగ్గరకు జానకి రాలేదు. కాని నన్ను రమ్మంది. అయామ్ రైట్. షి స్టిల్ లవ్స్ మీ. . . స్వేచ్ఛ కోరేవాళ్ళకు బంధాలు సంకెళ్ళు విడదీసుకోవా లనుకునేవారి కన్నీళ్ళూ, బాధ. ఇది నాకు తెలిసిన జీవితం. . . ఇంతకీ విశాఖలో నువ్వు వచ్చిన పని కాయా, పండా?''

''కంపెనీ నష్టపోయింది. ఎనిమి[illegible] వందలు హోటల్ బిల్. డ్రింక్స్‌కి. . .''

''సరే మరి చెప్పకు. నీ శక్తికి మించి ఖర్చు చెయ్యడం నీ అలవాటు. అసలు ఖర్చు పెట్టలేక పోవడం నా స్వభావం. నాకు ఇప్పట్లో అవసరం లేదు. [illegible] దగ్గరుంచు బతుకులో నేర్చుకో వలసింది చాలా ఉంది. జీవితసత్యా[illegible] తెలుసుకోడానికి ఒక జన్మ చాలదు. పూర[illegible] జ్ఞాపకాలు, పునర్జన్మలో మనతో రావు'' జేబులోంచి నోట్ల కట్ట టేబుల్ మీ[illegible] పెట్టి లేచాడు విరించి, నిట్టూరుస్తూ. *